ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఉదయం
విజయవాడ
బుధవారం
29—1—1975
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 293
పుటలు : 4
వెల : 25 పైసలు

అందమైన వజ్రములు
ద్వి గుణీకృతమైన
ఆనంద మిచ్చే బహుమతి....
అది మంచిదై వుండాలి
పైగా మీరే యివ్వదలిచింది
శ్రేష్ఠమైన వజ్రములకు
పేరు పొందిన
బా పాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రిటన్ బజారు, మద్రాసు-3.

సభాపతిగా శ్రీ రేబాల దశరథ రామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28: ఆంధ్రప్రదేశ్ శాసనసభకు శ్రీ రేబాల దశరథ రామిరెడ్డి నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

కాంగ్రెసు పార్టీ అభ్యర్థి అయిన శ్రీ దశరథరామిరెడ్డితో పాటు ప్రతిపక్షం నుంచి పోటీగా అభ్యర్థి పత్రాలు దాఖలు చేసిన సోషలిస్టు డెమొక్రాటిక్ ఫ్రంటు నాయకుడు శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి, పీపుల్స్ డెమొక్రాట్స్ నాయకుడు శ్రీ ఎ. శ్రీరాములు తమ అభ్యర్థి పత్రాలను ఉపసంహరించుకోవటంతో శ్రీ దశరథరామిరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక సాధ్యపడింది.

నేటి ఉదయం 10 గంటలకు శాసనసభ సమావేశం కాగానే అధ్యక్ష స్థానాన్ని అలంకరించిన ఉపసభాపతి శ్రీ రహమాన్ ఖాన్ యిరువురు ప్రతిపక్ష సభ్యుల అభ్యర్థిత్వాల ఉపసంహరణను గురించి సభకు తెలుపుతూ తాత్కాలికంగా శ్రీ దశరథరామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

అనంతరం ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, ప్రతిపక్ష నాయకుడు శ్రీ వేముల వెల్లి కృష్ణన్, రివల్యూషనరీ పార్టీ సభ్యులు శ్రీమతి జె. ఈశ్వరీబాయ్, సభ్యుల స్థానంలో కూర్చుని వున్న శ్రీ దశరథరామిరెడ్డిని అధ్యక్ష స్థానానికి గౌరవ సూచనగా తీసుకుని వెళ్లి ఆశీనులను చేశారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ కృష్ణన్ శ్రీ దశరథరామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు హర్షాన్ని వెలిబుచ్చుతూ పూర్వ సభాపతులు వెలకొల్పిన సంప్రదాయాలను వినియోగిస్తూ సభా గౌరవ మర్యాదను మరింత యినుమడింపచేసే విధంగా ఆయన సభాపతి పదవిని నిర్వహించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే నానాటికీ పెరుగుతున్న కాంగ్రెసు పార్టీ సంఖ్యాబలానికి కాకుండా సభ్యుల వాదనలలోని విషయ పరిపుష్టికి సభాపతిగా ఆయన ఎక్కువ ప్రాధాన్యతను యిస్తూ వుంటారని తాము విశ్వసిస్తున్నామని చెప్పారు. తాను కేవలం కాంగ్రెసు అభ్యర్థిగా కాకుండా, ఏకగ్రీవ ఎన్నిక దృష్ట్యా అన్ని పక్షాలకు అభ్యర్థిగా వ్యవహరిస్తూ, సభా నిబంధనలను ప్రజలకు శాసనసభ మరింత ప్రయోజనకరం కాగల విధంగా నిర్వచనం యిస్తూ అవసరమైనప్పుడు ఆ నిబంధనలను సవరించడానికి కూడ వెనుదీయకుండా ఆయన వ్యవహరించగలరని ఆశిస్తున్నామని కూడ శ్రీ కృష్ణన్ అన్నారు.

ఎస్. డి. ఎస్. నాయకుడు శ్రీ శ్రీనివాసులు రెడ్డి సభ్యుల హక్కులను సభహుందాతనాన్ని మంచి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ శ్రీ దశరథరామిరెడ్డి తమ కార్యాన్ని నిర్వహించగలరని ఆశిస్తున్నామన్నారు.

అటుపిమ్మట సభానాయకుడు శ్రీ వెంగళరావు, ప్రతిపక్ష నాయకుడు శ్రీ కృష్ణన్, యితర పక్షాల నాయకులు, సభ్యులు శ్రీ దశరథరామిరెడ్డి గుణగణాలను, రాష్ట్రంలో వివిధ రంగాలలో చేసిన బహుముఖ సేవను వ్రస్తుతిస్తూ ప్రసంగించారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శ్రీ దశరథ రామిరెడ్డిని అభినందిస్తూ పార్లమెంటు సభ్యునిగా, శాసన సభ్యునిగా, వ్యాయవాదిగా ఆయన వున్న నాలుగు దశాబ్దాల అనుభవాన్ని ప్రయోజనకరంగా వాడుకోవాలనే ఉద్దేశ్యంతోనే ఆయనను సభాపతి పదవికి ఎన్నుకోవడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఏకగ్రీవ ఎన్నికకు తోడ్పడిన ప్రతిపక్ష సభ్యులను కూడా ముఖ్యమంత్రి అభినందించారు. దేశంలో ప్రస్తుతం నెలకొని వున్న పరిస్థితులలో శాసనసభ బాధ్యత మరింత ఎక్కువైనదని యీ సభ హుందాగా, మరింత ఎక్కువగా ప్రజలకు ఉపయోగపడే విధంగా పని చేయగలిగేట్లు శ్రీ దశరథరామిరెడ్డి కృషి చేయగలరనడంలో తమకు సందేహం లేదని ముఖ్యమంత్రి అన్నారు. తమ కర్తవ్య నిర్వహణను ఆయన నిష్పాక్షికంగా సభను చక్కగా నిర్వహించాలనే పేరు ప్రతిష్ఠలు తెచ్చుకునే విధంగా వ్యవహరించేట్లు తమ నుండి సంపూర్ణ సహకారం సహకారాలు లభిస్తాయని హామీ ఇచ్చారు.

అంటే కాంగ్రెసు పార్టీ నాయకుడు సభాపతి పదవికి అభ్యర్థిని నిర్ణయించేటప్పుడు సభాపతి పదవికి గల గౌరవ ప్రతిపత్తి దృష్ట్యా ప్రతిష్ఠలను కూడా సంప్రతించి వుండవలసిందని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నారు. "ఆయన టిష్టిలో ప్రతిష్ఠలు అనేవి చచ్చిపొయ్యాయా?" అని సభ్యుడు ప్రశ్నించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో అసంకారం అసమంజసం కదా అని ఆయనమాట్లాడుతూ ఒక వ్యక్తి వీరిక ఏ నేత రాజీనామా వ్యవస్థకు తగదని చెప్పారు.

వి. డి. నాయకుడు శ్రీ ఎ. శ్రీరాములు పోలీసు రాజ్యంగా తలపోతలు ప్రభుత్వ పాలనలో శాసనసభ కూడా పాలన సహకారంతో పని చేసే అవకాశాన్ని తాపు తీసుకుంటే శ్రీ దశరథరామిరెడ్డి సభాపతి పదవిని నిర్వహించాలన్నారు. పార్లమెంటు ప్రజాస్వామ్యం అనేకమైన పరీక్షలను గడ్డు అవుతున్న పరిణామంలో ప్రజలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో విశ్వాసం సన్నగిల్లుతున్న పరిస్థితులలో శాసన సభల నిర్వహణాధికారులు ఎదుట బాధ్యతలు మరింతగా పెరిగినవని అయన సూచించాలని శ్రీ శ్రీరాములు కోరారు.

ఈ సందర్భంలో ప్రముఖులు సభ్యులందరు పూర్వ సభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి తమ పదవి నిర్వహణలో ప్రదర్శించిన సహనము హుందాతనము దక్షతల గురించి మని అభినందనలు తెలిపారు. ప్రముఖులు అవేశోద్రేకాలు సడలినప్పుడు హాస్యోక్తులతో చిరునవ్వులతో చాకచక్యంతో ఆయన వ్యవహరిస్తూ సభా కార్యక్రమాలు కొనసాగడానికి అనుసరించిన పద్ధతులను వారు శ్లాఘించారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (కాం) మాట్లాడుతూ శ్రీ దశరథరామిరెడ్డి కూడ శ్రీ పిడతల రంగారెడ్డి వలనే వ్యవహరించుకున్న గలరనే నం పూర్ణ విశ్వాసం తమకు వున్నదన్నారు.

సమీపం సమాసదులు కమిటీ దశరథరామిరెడ్డి లాంటి సమర్థులు సభ్యుల సర్వాధికం చేసుకునేట్టుగా రాష్ట్రంలో రాజ్యాంగ స్థాపనకు మార్గం ఏర్పడగలదని ఆశిస్తున్నామన్నారు. సభ్యుల హక్కుల పరిరక్షణలో శ్రీ దశరథరామిరెడ్డి జంకుగొంకులు లేకుండా వ్యవహరించాలని శ్రీ కుడి పూడి (సభాకరరావు (కాం) విజ్ఞప్తి చేశారు. సభ్యులు మరింత సమర్థవంతంగా శాసనసభ ప్రజలు యింకా ఎక్కువ ప్రయోజనకరంగా పని చేయుగలిగేట్టుగా సభ్యులకు కావలసిన సౌకర్యాలను సమకూర్చడానికి శ్రీ దశరథరామి

(మిగతా 2 వ పేజీలో)

నిష్పాక్షికంగా కర్తవ్య నిర్వహణ: రేబాల హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 28 : శాసనసభ సభాపతిగా తమ విద్యుక్త ధర్మ నిర్వహణలో నిష్పక్షపాతంగా, అన్ని పక్షాలపట్ల, అన్ని సమస్యల పట్ల సమ దృష్టితో తాము వ్యవహరించ గలమని నేను సభాపతిగా ఎన్నికయిన శ్రీ రేబాల దశరథరామిరెడ్డి, సభలో అన్ని పక్షాల నాయకులు, శాసన సభ్యులు, తమను గురించి చేసిన ప్రశంసలకు సమాధానం చెబుతూ హామీ యిచ్చారు.

ఈ కర్తవ్య నిర్వహణలో సభా గౌరవమర్యాదలు యినుమడించే విధంగా నడుచుకోవడానికి శక్తివంచన లేకుండా తాము పని చేస్తామని ఆయన పేర్కొంటూ, ఈ సందర్భంలో సభ్యులంతా తమ సంపూర్ణ సహకారాలు తమకు లభించ జేయాలని విజ్ఞప్తి చేశారు.

తమ ఏకగ్రీవ ఎన్నికకు అనువుగా అభ్యర్థి త్వాలను ఉపసంహరించుకున్న శ్రీ శ్రీనివాసులు రెడ్డికి, శ్రీరాములుకు, అన్ని యితర పక్షాల సభ్యులకు ఆయన దన్యవాదాలు తెలుపుతూ, సభ్యుల ఆదరాభిమానాలతో తాము పూర్వ సంప్రదాయాలను పరిరక్షిస్తూ, మంచి సభాపతన సంప్రదాయాలు నెలకొల్పడానికి ప్రయత్నిస్తామని అన్నారు.

అన్నిచోట్లా పుష్కలంగా రాబీపంట: పార్లమెంటు సలహా సంఘం సమావేశంలో వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 28 : దేశంలో ప్రతిచోటా రబీపంట చాలా బాగుందని కేంద్ర వ్యవసాయ, నీటిపారుదల మంత్రిత్వానికి అందిన కడపటి వార్తలలో తెలుస్తున్నది.

వ్వేద్రా విషయిలో ఆహారధాన్యాల సేకరణ తక్కువగా వుండే దోరణి కూడా అట్లాగే కొనసాగుతున్నది, అని తమ మంత్రిత్వపు పార్లమెంటు సలహా సంప్రతింపుల సంఘ సమావేశంలో శ్రీ జగ్జీవన్‌రామ్ చెప్పారు.

దేశంలో కొన్ని ప్రాంతాలలో ఆలస్యంగా కోతలు అవటం మూలాన మార్కెటుకు ధాన్యం రావటం ఆలస్యం అయినప్పటికీ ఖరీఫ్‌పంట సేకరణ దాదాపు గత సంవత్సరంలాగే బాగానే వుంటుందని భావిస్తున్నట్లుకూడా శ్రీ రామ్ పేర్కొన్నారు.

అంతర్రాష్ట్ర నదీజలాల సంపదిలో తగాదాలను శీఘ్రంగా పరిష్కారం చేయాలని సమావేశంలో సలహాదారు సభ్యులు గట్టిగా వాదించారు. ఈ తగాదాలు అపరిష్కృతంగా వుండటాన, దేశం మొత్తం మీద 115 డాకా నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మిపోయినై అని వారు అన్నారు.

నేటి వరకు జరిగిన మొత్తం ఖరీఫ్ ధాన్యాల సేకరణ బియ్యం సేకరణ వరుసగా 22.77 లక్షల టన్నులు, 19.43 లక్షల టన్నులు అని సమావేశంలో వెల్లడించటం జరిగింది. 1973—74 లో వీటి సేకరణ వరుసగా 25.3 లక్షల టన్నులూ, 23 లక్షల టన్నులు జరిగింది.

గత నాలుగేండ్లలో బియ్యం సేకరణ 1970—71 లో 31.96 లక్షలటన్నులు, 1971—72 లో 31.16 లక్షలటన్నులూ 72—73 లో 27.06 లక్షల టన్నులూ, 73—74 లో 38.86 లక్షల టన్నులు జరిగినది.

కొత్త పద్ధతుల కర్మాగారాలకు ఉదారంగా పద్ధతుల సడలిన ఆర్డర్లు, ఇవ్వాలనీ తేనీటో వెరకు ఉత్పత్తిదారులకు రుణ చెల్లింపులు వాటికి కన్వర్షన్ కాగలవనీ, శ్రీ తె. సూర్యనారాయణ (పంజ్ర), సిద్ధి నగాలు చేలగా ఆయన చెప్పినదేరకం ఫ్యక్టరీలు ఇబ్బందులను పత్రికార నిడుదల ఆర్డర్లు మోయింటే టప్పుడు, దృష్టిలో పుంచుకోవలసిన ఉదుగుతుందని శ్రీ జగ్జీవనరామ్ హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

ప్రపంచ తెలుగుమహాసభ సందర్భంగా ప్రత్యేక తపాలా బిళ్ళ

న్యూఢిల్లీ, జనవరి 28 : ఏప్రిల్‌లో జరిగే ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ప్రత్యేక తపాలా బిళ్లను విడుదల చేయాలని తపాలా బిళ్ల ముద్రణకు సంబంధించిన సంప్రదింపుల సంఘం నేడు సిఫారసు చేసింది.

ఈ ఏడాది మొత్తంమీద 30 కి పైగా ప్రత్యేక తపాలా బిళ్లలను విడుదల చేస్తారు.

అంతర్జాతీయ మహిళా సంవత్సరం, దివ్యజ్ఞాన సమాజ బంగారు వార్షికోత్సవం సందర్భాలకు, ప్రముఖ రచయిత శరత్‌చంద్ర చటర్జీ గౌరవార్థం ప్రత్యేక తపాలా బిళ్లలు విడుదల చేస్తారు.

—:o:—

కార్డులపై కంట్రోల్ వస్త్రం పంపిణీ

విజయవాడ, జనవరి 28 : విజయవాడ, మచిలీపట్నం, గుడివాడ పట్టణాలలో బి. సి, డి కార్డుల వారికి ఒక్కొక్కరికి 10 మీటర్ల కంట్రోల్ వస్త్రం పంపిణీ చేయాలని కృష్ణాజిల్లా కలెక్టర్ ఉత్తర్వు జారీ చేశారు. జిల్లాలోని గ్రామాలలో చౌక దుకాణాల ద్వారా ఎ. కార్డుల వారికి కూడా 10 మీటర్ల వంతున కంట్రోల్ వస్త్రం ఇస్తారు.

సిబ్బాగర్ జిల్లాలో భద్రతా చర్యలు

బోర్హాట్, జనవరి 28: నాగభూమిలో భద్రతా చర్యలు నిర్వహించిన భద్రతా చర్యల పరిశీలన, సలహాలు అద్భుతమైనవి మరియు అస్సాంలోని సిబ్బాగర్ జిల్లాలోని వెస్టర్ని యిబ్బంది, అధికార వర్గాలు రెండు తున్నవి.

అద్భుత నాగాలు వ్యతిరేకంగా జిల్లా అధికారులు గట్టి భద్రతా చర్యలు చేశారు.



కొత్త సభ్యుల ప్రమాణ స్వీకృతి : సభాపతి తీర్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28 : శాసన సభాపతిగా ఎన్నికై సభాధ్యక్ష స్థానాన్ని అలంకరిస్తూనే శ్రీ రేబాలదశరథరామిరెడ్డి ఒక సభ్యుని ధర్మసందేహాన్ని ఎదుర్కొని ఏమాత్రం తడుముకోకుండా తృటిలోనే దానిని పరిష్కరించారు.

శ్రీ దశరథరామిరెడ్డి అధ్యక్ష స్థానంలో ఆసీనులు కాగానే శ్రీ సి. ఎ. కె. రావు (ఇం) యిచ్చిన ఉప ఎన్నికలలో గెల్చిన ముగ్గురు సభ్యులకు తాత్కాలికంగా సభాపతి పదవిని నిర్వహించిన ఉపసభాపతి శ్రీ రెహమాన్‌ఖాన్ సభాపతి కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించడం సభానిబంధనలకు విరుద్ధమని అభ్యంతరం తెలిపారు. ఉపసభాపతి సభాధ్యక్ష స్థానంలో కూర్చున్నప్పుడే సభాపతికి వుండే అధికారాలు వుంటాయనీ అందువల్ల సభలో ఆయన సభాపతిగా వ్యవహరించజాలరని వాదించారు.

రాజ్యాంగం 180 అధికరణం ప్రకారం సభాపతి పదవి ఖాళీగా వున్నట్లయితే ఉపసభాపతియే సభాపతిగా వ్యవహరిస్తారనీ సభాపతికి వుండే అధికారాలు అన్నీ ఆయనకు ఎస్సాయనీ ఉపసభాపతి కూడా రేనప్పుడు గవర్నర్ తాత్కాలికంగా ఎవరినైనా సభాపతి బాధ్యతలు నిర్వహణకు నియమించవచ్చునని అంటే వల్ల ఉపసభాపతి చేసినదానిలో దోషమబులేదనీ అంగీకరించాలనీ శ్రీ దశరథ రామిరెడ్డి తీర్పు చెప్పారు.

—:o:—

రాన్పూరు, జనవరి 28 : నవాబ్‌గంజ్, స్టల్‌టోలీ పోలీసు స్టేషన్ల ప్రాంతాలలో ఈ నెల 29 వరకు సాయంకాలం నుంచి ఉదయం వరకు కర్ఫ్యూ విధించారు.

రాష్ట్రానికి శాశ్వతమైన టెలివిజన్ కేంద్రం : గుజ్రాల్ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28: ఆంధ్రప్రదేశ్‌లో శాశ్వతమైన టెలివిజన్ కేంద్రం ఒకటి ఏర్పాటు కాగలదనీ, 1975 ఆగస్టు నాటికి కర్నూలు, హైదరాబాద్, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలలో 400 గ్రామాలలో టెలివిజన్ సెట్లను నెలకొల్పడం జరుగుతుందనీ రేడియో సమాచారశాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నిన్న శుక్రవారం పత్రికా విలేకరుల గోష్ఠిలో తెల్పారు.

అప్పుడే 150 సెట్లను నెలకొల్పడం జరిగిందనీ, ఆగస్టు నాటికి మిగతా 250 సెట్లు ఏర్పాటు కాగలవనీ ఆయన వివరించారు.

టెలివిజన్ కేంద్రం కోసం ఆకాశవాణి కేంద్రం (హైదరాబాదు) సమీపంలో ఒక భవనాన్ని సేకరించడమైనదనీ, త్వరలోనే ఆర్థిక సహాయం లభించగలదనీ శ్రీ గుజ్రాల్ చెప్పారు.

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రానికి ఇప్పుడు నాలుగు ఛానల్స్ ఉన్నవనీ, మరొక ఛానల్ ఏర్పాటు కాగలదనీ ఆయన తెల్పారు.

ఆకాశవాణి విజయవాడ కేంద్రానికి రు. 45 లక్షలు ఖర్చుతో శాశ్వతమైన భవనం ఏర్పడగలదనీ వచ్చే సంవత్సరాంతానికి కొత్త స్టుడియోతో అది సిద్ధం కాగలదనీ శ్రీ గుజ్రాల్ చెప్పారు. విశాఖ పట్టణంలో శక్తి వంతమైన 100 కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్ ఏర్పాటు అవుతుందనీ, 1976 నాటికి స్టుడియోతోపాటు ఇదిసిద్ధంకాగలదనీఅన్నారు. ఇంత వరకు సాయంత్రంపూట మాత్రమే ప్రసారాలు చేస్తున్న కడపకేంద్రం ఉదయం, మధ్యాహ్నం ప్రసారాలు కూడా చేస్తుందని తెల్పారు.

విదేశాలకు కార్యక్రమాలను ప్రసారం చేసేందుకు దక్షిణాదిన ఒక ట్రాన్స్‌మిటర్‌ను నెలకొల్పే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు కూడా కేంద్ర మంత్రి వెల్లడించారు. ఇందుకు తిరువతిగాని, బెంగుళూరుగాని అనుకూలమైన స్థలాలుగా ఉంటాయన్నారు.

న్యూస్‌ప్రింట్ కొనుగోలు చేసి, మేగజైన్లకు అమ్మేందుకు ప్రభుత్వం తరఫున సదుపాయం కల్పించవలసిందని వివిధ ఉర్దూ మేగజైన్ సంపాదకులు విజ్ఞప్తి చేయగా మంత్రి తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. అయితే ఇందునిమిత్తం రాష్ట్ర సహకార బ్యాంకును సంప్రదించి ఒక సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకోవలసినదనీ, ఆ బ్యాంకే న్యూస్ ప్రింట్ కోటాను సేకరించి సంఘ సభ్యులకు న్యూస్‌ప్రింట్ విక్రయించ గలదనీ చెప్పారు.

—:o:—

30 దేశాలకు భారత్ సబ్బుల ఎగుమతి

న్యూఢిల్లీ, జనవరి 28 : భారత్ సబ్బులకు పెక్కు విదేశ మార్కెట్లలో గిరాకీ హెచ్చుగా వుంది. 1973—74లో భారత్ సుంచి రు. 384 లక్షల కిమ్మతు చేసే సబ్బులు ఎగుమతి కాగా, అందులో టాయిలట్ సబ్బుల కిమ్మత రు. 15 లక్షలుగా వుంది. మొత్తం 30 దేశాలకు దీనిని దిగుమతి చేసుకున్నాయి. అందులో నేపాల్‌ది తొలిస్థానంగా వుంది. దేశంలో సబ్బులు తయారు చేసే కేంద్రాలు 46 ఉన్నాయి. దీని ఉత్పాదక శక్తి సాలుకు 218878 టన్నులు. దీనిని మరి 7200 టన్నుల పెంచడానికి అనుమతించారు. అసలు ఉత్పత్తి 235 వేల టన్నులుగా వుంది. 1978—79 నాటికి 340 వేల టన్నుల వరకు ఉత్పత్తిని పెంచి, విదేశ సబ్బుల దిగుమతికి అడ్డు మతించరాదన్న లక్ష్యంతో ప్రయత్నాలు జరుగుతున్నవి.

"పెన్షనూ లేదూ పాడూ లేదూ, బట్టల ధరలు ఎక్కువయి పోయాయని నిక్కరు తొడుక్కుంటున్నా కొంచెం అన్నా ఆదా చేదావని !"

దొంగసంతకాలపై ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటన: గోవిందసింగ్, జైపాల్ రెడ్డి ఖండన

(ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28 : సభాపతి పదవికి పోటీ అభ్యర్థిని నిరాటంకంగా 65 మంది ప్రత్యర్థివర్గ కాంగ్రెసు సభ్యులు చేసిన సంతకాలు దొంగసంతకాలులని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చేసిన ఆరోపణను శాసనసభ్యులు శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి, శ్రీ టి. గోవిందసింగ్ నేడు ఖండించారు.

ఈ ఆరోపణను గురించి నిన్నటి పార్టీ సమావేశంలో తెల్పుకోవాలని తాము అనుకొన్నామనీ కొందరు ఇతర సభ్యులు గూడా అందుకు అవకాశాన్ని కోరారనీ స్థానీ ముఖ్యమంత్రి ఎవరికీ ఈ విషయంపై అవకాశం ఇవ్వలేదనీ వారోక సంతకాలు చేసినట్లు తెలుపడానికి ఈ విషయం పై ప్రకటనలో చెప్పారు. దానిని బట్టి ముఖ్యమంత్రి చేసిన ఆరోపణ నిరాధారమయిందని స్పష్టమవుతున్నదని కూడా వారు చెప్పారు. అయినప్పటికీ యీ ఆరోపణను గురించి మరోకసారి పార్టీ సమావేశంలోనే తెల్పుకోగలమని వారిరువురు చెప్పారు.

భారత్‌కు బ్రిటన్ ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, జనవరి 28 : బ్రిటన్ 1974—75లో భారత్‌కు మరొక రు. 38 కోట్ల ఆర్థిక సహాయాన్ని ఇవ్వజూపుతున్నది. బ్రిటన్ నుంచి రసాయనిక ఎరువులు, పరిశ్రమల విడి భాగాలు, కొన్ని రకాల వస్త్రాల దిగుమతులకు ఈ సహాయం వినియోగపడుతుంది.

సభాపతిని పేరుతో పిలువరాదు: సభాపతి ఆదేశం

హైదరాబాద్, జనవరి 28 : సభలో అధ్యక్షస్థానాన్ని అలంకరించిన వారిని సభాపతి అని సంబోధించవలసినదిగా పేరుపెట్టి పిలువరాదని నేడు శాసన సభలో సభాపతి శ్రీ రేబాల దశరథరామిరెడ్డి తీర్పునిచ్చారు.

సభాపతిగా ఆయన ఎన్నికైన సందర్భంలో లభించిన అభినందనలు తెలుపడానికి శ్రీ సి. ఎ. కె. రావు (ఇం) లేచి "దశరథరామిరెడ్డిగారు" అని సంబోధించగా ఎస్. డి. ఎస్. నాయకుడు శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి అందుకు అభ్యంతరం లేవదీశారు.

సభానిబంధనల ప్రకారం సభాపతిని పేరుతో సంబోధించరాదని శ్రీ దశరథరామిరెడ్డి అన్నారు. అంతేకాక సభ్యులు కూడా పేరుపెట్టి పిలవడం సాంప్రదాయం కాదనీ వారిని నియోజక వర్గం పేరుపలికి ఫలాన నియోజకవర్గం సభ్యుడు అనే సంబోధించాలనీ సభానిబంధనలు తెలుపుతున్నవని అన్నారు

అది నిజమే అయినప్పటికీ ప్రస్తుత సందర్భంలో సభాపతిగా ఎన్నికైనందుకు అభినందిస్తూ తెలుపవలసింది శ్రీ దశరథరామిరెడ్డి గారికి గనుక తాము అలా సంబోధించామని శ్రీ రావు జవాబు చెప్పారు.



బిహార్లో గిరిజనులు నాయకుడు శ్రీ ఫ్రెడ్రిక్ టిగ్గా నిరసన సభలో పాల్గొని ప్రసంగిస్తున్నారు. పైచిత్రంలో బాణాలు మరియు శత్రువులు ప్రయోగించు వాళ్ళు పాల్గొని పాల్గొన్న దృశ్యం

యూనివర్శిటీలనిర్వహణలో ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం

మంత్రి శ్రీ మండలి హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28 : రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల నిర్వాహక సంస్థలలో ఉపాధ్యాయుల తరఫున ఎన్నికైన ప్రతినిధులకు తగిన ప్రాతినిధ్యం ఇస్తామని కళాశాల అధ్యక్షులకు విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు హామీ ఇచ్చారు.

"విశ్వవిద్యాలయాల చట్టాలకు తగిన సవరణలు" పై తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల టీచర్స్ సంఘం రెండు 24, 25 తేదీలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమావేశంలో శ్రీ మండలి పాల్గొన్నారు.

కామన్, సిండికేట్, అకడమిక్ కౌన్సిల్, ఫైనాన్స్, బోర్డు ఆఫ్ స్టడీస్‌లలో ఉపాధ్యాయులకు సభ్యత్వం [illegible] ఉపాధ్యాయులు [illegible] ప్రతినిధులు [illegible] కార్యక్రమాలలో [illegible] సంప్రదింపు, [illegible] సంఘాలు [illegible] సంఘాలు [illegible] సేవ్యాన్న సంస్థలలో యువ ఉపాధ్యాయులు సాధ్యమైనంత త్వరలో కూడా కోరారు. విద్యార్థుల నుంచి వైస్ ఛాన్సలర్లను నియమించాలనే విషయంలో పలువురు [illegible] అభిప్రాయాలు వెలిబుచ్చారు. సిండికేట్ అధ్యక్షులు శ్రీ భూపేశ్‌గుప్తా ప్రసంగించారు.

అంతర్జాతీయ సంగతులలో మనదేశం స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామ్యానికి ఆదర్శమని అన్నారు.

భారతదేశాన్ని, ఇతరదేశాలను పోలిస్తే [illegible] విశ్వ రాజకీయ వాతావరణం, ప్రజాస్వామ్య [illegible] ఉపాధ్యాయులు [illegible] పాత్రలో [illegible] ప్రజాస్వామ్యాలు [illegible] సంప్రదింపు, [illegible] స్వవిద్యాలయాన్ని సంప్రదించి, [illegible] సేవ్యాన్న సంస్థలలో యువ ఉపాధ్యాయులు సాధ్యమైనంత త్వరలో కూడా కోరారు. విద్యార్థుల నుంచి వైస్ ఛాన్సలర్లను నియమించాలనే విషయంలో పలువురు [illegible] అభిప్రాయాలు వెలిబుచ్చారు. సిండికేట్ అధ్యక్షులు శ్రీ భూపేశ్‌గుప్తా ప్రసంగించారు.

అంతర్జాతీయ సంగతులలో మనదేశం స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామ్యానికి ఆదర్శమని అన్నారు.

భారతదేశాన్ని, ఇతరదేశాలను పోలిస్తే [illegible] విశ్వ రాజకీయ వాతావరణం, ప్రజాస్వామ్య [illegible] ఉపాధ్యాయులు [illegible] పాత్రలో [illegible] ప్రజాస్వామ్యాలు [illegible] సంప్రదింపు, [illegible] స్వవిద్యాలయాన్ని సంప్రదించి, [illegible]

ఉపాధ్యాయ ప్రతినిధులచే శాసనమండలిలో కొత్తవర్గం

శాసనసభ్యుల అటకాయింపు : శాసనసభలో ఫిర్యాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28 : సభాపతి పదవికి అభ్యర్థి పత్రాలు దాఖలు చేసిన ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి, శ్రీ ఎ. శ్రీరాములు వాటి ఉపసంహరణ కొరకు నేటి ఉదయం శాసన సభ కార్యాలయానికి వస్తుండగా ప్రవేశ ద్వారందగ్గర తమను పోలీసులు నిరోధించినట్లు, నేడు శాసన సభలో వారిరువురు ఆరోపించారు.

సభాపతిగా ఎన్నికైన దశరథరామిరెడ్డికి శ్రీ శ్రీనివాసులురెడ్డి అభినందనలు తెలుపుతూ ప్రవేశద్వారం దగ్గర పోలీసులు కొంత సేపు తమను నిలిపి ఆ తరువాత పోనిచ్చారని సభాభవనం దగ్గరకూడా అలాగే జరిగిందనీ ఆరోపిస్తూ శాసనసభ ప్రధాన కార్యనిర్వహణాధికారి కూడా నిస్సహాయులుగా నిండి పోయారనీ అన్నారు. ఇది సభ్యుల హక్కులకే భంగకరమైన వ్యవహారమని ఆయన ఆందోళన తెలిపారు.

దీనిని చాలా తీవ్రమైన విషయంగా పరిగణించాలని శ్రీ ఎ. శ్రీరాములు కోరారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు సమావేశాలు జరుపుకునే శాసన సభ ప్రాంగణంలోనే విపరీతమైన పోలీసు బందం ఎందుకు అని ప్రశ్నిస్తూ "పోలీసు సహాయంతో మనం శాసన సభ సమావేశాలు జరుపుకోవలసి వస్తున్నది అని ప్రజలు నేరిత్తి చూసే విధంగా వుండరాదు" అని శ్రీ శ్రీరాములు ఆవేదన వెలిబుచ్చారు.

అభినందనలకు సమాధానమిస్తూ సభాపతి శ్రీ దశరథరామిరెడ్డి సభ్యులకు కలిగిన అసంతృప్తి విచారిస్తూ సభ్యుల హక్కులకు భంగకరంగా యేవీ జరుగకుండా తాము కృషి చేస్తుంగా వ్యవహరించుకొనగలిగేట్లుగా ముందు ముందు ముఖ్యమంత్రి యితర పక్షనాయకులు సభ్యులు యేమో సహకరించాలని కోరారు.

కాంగ్రెసుకు ప్రత్యామ్నాయ ప్రభుత్వాలు: సి. పి. ఐ. కృషి

విజయవాడ, జనవరి 28 : గుత్త స్వామ్యంగా సాగుతున్న కాంగ్రెసు పరిపాలనకు ప్రత్యామ్నాయంగా వుండే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఇకపై భారత్ కమ్యూనిస్టు పార్టీ —సి. పి. ఐ.— గట్టిగా ప్రయత్నించగలదనీ అయితే అభివృద్ధి నిరోధక పార్టీలో, అట్టి శక్తులూ, అధికార పక్షం నుంచి పక్షపాతాన్ని భాగస్థులను చేసుకోవానికి చేస్తున్న ప్రయత్నాలను వమ్ముచ

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. పుష్య బహుళ విదియ :

1975వ సం. జనవరి 29 బుధవారం బుధ: బ. విదియ: ప. 1.05, మఘ : రా 7.32, వర్జ్యం : ప. 9.02 మొదలు 10.36 వరకు. దు. 2.37 మొదలు 4.02 వరకు

1975 వ సం.జనవరి 30 గురువారం గురు : బహుళ తదియ ప. 9.30, చవితి: తె. 6.17, పుబ్బ: సా 4.48 వర్జ్యం: రా. 11.18 మొదలు 12.45 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. పుష్య బహుళ విదియ:
బుధవారం

గవర్నర్ ప్రసంగం

—:o:—

ఆంధ్రప్రదేశ్ ఉభయ శాసన సభల సమావేశాలను ప్రారంభిస్తూ తాత్కాలిక గవర్నర్ శ్రీ ఓబులరెడ్డి తమ ప్రసంగంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలవల్ల, రాష్ట్రం వివిధ రంగాలలో పురోభివృద్ధి సాధిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ పరిస్థితి మెరుగుపడి ఆహారధాన్యాల ఉత్పత్తి రికార్డు స్థాయిని అందుకొన్నదని, విద్యుచ్ఛక్తి పరిస్థితి కూడా మెరుగైందని, పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణం ఏర్పడిందనీ, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయడానికి అధికంగా కేటాయింపులు జరిగాయని, పన్నులు ఎక్కువ చేయడం ద్వారా వ్రణాళిక పెట్టుబడికి అవసరమైన వనరుల్ని ప్రభుత్వం సమీకరించుకోగలిగిందని ఆయన వివరించారు.

ఈ ప్రసంగాన్నిబట్టి రాష్ట్రంలో పరిస్థితి మెరుగైనట్లు కనిపించవచ్చు గాని, సంతృప్తి చెందగలిగినంతగా మెరుగు కాలేదు. ఆహారధాన్యాల ఉత్పత్తి 86 లక్షలటన్నులకు పెరిగి, ఇతరరాష్ట్రాలకుకూడా సప్లయి చేయగల స్థితిలో ఉన్నప్పటికీ ఇక్కడ ధరలు ఇంకా మండిపోతూ, పండినపంట మార్కెట్‌కు అందక జనం కటకటపడక తప్పడం లేదు. దీనికితోడు మిగతా నిత్యావసర వస్తువుల ధరలుకూడా అధికంగా ఉంటూ కొన్ని వస్తువులు దొరకని స్థితికూడా ఏర్పడింది.

విద్యుదుత్పత్తి విషయంలో ఈ మధ్య పరిస్థితి కొంత మెరుగైనప్పటికీ కొరతపూర్తిగా తొలగలేదు. పెరుగుతున్న అవసరాల దృష్ట్యా ఇప్పుడు నిర్మాణంలోఉన్న విద్యుత్ ప్రాజెక్టులు పూర్తిఅయినా అవి సరిపోవని అంటున్నారు. అందుకే గవర్నర్ తమ ప్రసంగంలో సూపర్ థర్మల్ కేంద్రాల విషయం ప్రస్తావించారు. ఇందుకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం ఇదివరకే కొన్ని ప్రతిపాదనలను ఢిల్లీకి పంపి ఉన్నా, ఇప్పుడు కొందరు ప్రముఖులు సూపర్ థర్మల్ కేంద్రాలు మన దేశానికి పనికిరావనే వాదాన్ని లేవదీసినందున కేంద్రానికి ఎంతో వచ్చజెబితేగాని ఇవి వచ్చే అవకాశం కనిపించడంలేదు.

పంచవర్ష ప్రణాళిక అభివృద్ధి కార్యక్రమాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి ప్రశంసనీయమనే అనాలి. 1973—74లో 89 కోట్లుగా ఉన్న వార్షిక ప్రణాళిక పెట్టుబడిని వర్తమాన సంవత్సరంలో 142 కోట్లకు పెంచుకోగలిగింది. వచ్చే ఏడు ఈ పెట్టుబడి మరికొంత ఎక్కువగానే ఉంటుంది. అయితే, పెరిగిన పెట్టుబడి దామాషాలో కేంద్రం తన సహాయాన్ని పెంచే అవకాశం లేకపోతే, వ్యవసాయానికి, విద్యుచ్ఛక్తికి అత్యధిక ప్రాధాన్యంఇచ్చే ఈ వార్షిక ప్రణాళిక భారాన్నిరాష్ట్రప్రభుత్వం సొంత వనర్లపై ఆధారపడి ఎంత మటుకు భరించగలదో తెలియదు.

అసలు రాష్ట్రం అభివృద్ధికి తలపెట్టిన కార్యక్రమాలు నత్తనడక వడుస్తున్నాయంటే, మన రాష్ట్రంపట్ల కేంద్ర ప్రభుత్వపు చిన్నచూపే కారణమవాలి. నాగార్జునసాగర్ వంటి యావద్దేశ ప్రయోజనంగల ప్రాజెక్టు విషయంలోనే కేంద్రం ఉదాసీనంగా ఉన్నప్పుడు, మిగతా వాటి విషయం వేరే చెప్పనక్కరలేదు. కనుక రాష్ట్ర సమగ్ర పురోభివృద్ధికి చర్యలు సంకల్పించినంతమాత్రాన సరిపోదు. ఆ చర్యలు ఫలోన్ముఖం కావడానికి అవసరమైనంతగా కేంద్ర సహాయాన్ని సాధించడంలోనే రాష్ట్ర ప్రభుత్వ దక్షత ఇమిడి ఉంటుంది.

పట్టణాల అస్తవ్యస్తపు పెరుగుదల నిరోధ చర్యలు

న్యూఢిల్లీ, జనవరి 28 : దేశంలోనిపట్టణ ప్రాంతాల అస్తవ్యస్తపు పెరుగుదలను నిరోధించి, సరిదిద్దడానికి ఒక జాతీయ విధానాన్ని రూపొందించాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో వున్నదని వర్క్స్, హౌసింగ్ శాఖల సహాయ మంత్రి శ్రీ మోహన్‌ధారియా నేడు తెలిపారు.

పట్టణాల తయారీకి సంబంధించిన విధానపు ముసాయిదా తీర్మానంపై చర్చకు యిక్కడ ప్రారంభమైన నిపుణుల సమావేశంలో మాట్లాడుతూ, ఎట్టి ఆలస్యం లేకుండా యీ జాతీయ విధానాన్ని రూపొందించాలని ఆయన కోరారు.

దేశంలోని ప్రధాన నగరాల పెరుగుదలను నిలువరించడానికి లేదా తగ్గించడానికి శాసనాలు, ఆర్థిక సంబంధమైన చర్యలు తప్పనిసరి తీసుకోవాలని కోరే యీ ముసాయిదా తీర్మానాన్ని టవున్ ప్లానింగ్ సంస్థ రూపొందించింది.

పట్టణ అస్తులపై సరిమితికి పార్లమెంటులో బిల్లు తీసుకురావాలని సంకల్పించబడిందని, చట్టూ వ్యాపారాన్ని ఎదుర్కొనడానికి సాంఘిక, ఆర్థిక వ్యాయాన్ని సాధించడానికి యిది అవసరమని శ్రీ మోహన్‌ధారియా పేర్కొన్నారు.

వ్యక్తులు గ్రామీణ ప్రాంతాలను పోషణాన్ని ప్రోత్సహించే నిమిత్తం భారతదేశపు సమాఖ్య సంస్థాగత ప్రభుత్వ సహకారాన్ని ప్రశంసిస్తూ, ఉత్పత్తిని, ఉపాధిని పెంచే ఒక కార్యక్రమం త్రేంద, యురుత్పాదకాలు పెంచాలని పట్టణ ప్రభుత్వం కొన్ని ప్రోత్సాహకాలను సమకూరుస్తున్నదని, యితర రాష్ట్రాలలో కూడా దీనిని ప్రవేశపెట్టవచ్చునని ఆయన అన్నారు. ఈ విధానానికి కేంద్ర సహకారం లభించాలన్న అభిప్రాయాన్నిఆయన వ్యక్తం చేశారు.

టవున్, కంట్రీ ప్లానింగ్ సంస్థ అదనపు చీఫ్ ప్లానర్ శ్రీ సి. ఎస్. చంద్రశేఖర్ ముసాయిదా తీర్మానాన్ని సమర్పిస్తూ పట్టణాలు హెచ్చుగా ఉన్న రాష్ట్రాలలోనే తలసరి ఆదాయం రాష్ట్రాల విభిన్నాభివృద్ధి ఋజువు చేస్తున్నదని పేర్కొన్నారు.

అమెరికాలో గూఢచారి సంస్థలపై దర్యాప్తుకు సంఘం

వాషింగ్టన్, జనవరి 28 : సి. ఐ. ఎ., ఎఫ్. బి. ఐ, తదితర గూఢచారి సంస్థలపై సమగ్రమైన దర్యాప్తు జరిపేందుకు అమెరికన్ సెనెట్ వాటర్‌గేట్ పద్ధతిలోనే ఒక సంఘాన్ని నియమించింది.

అమెరికాలో సి. ఐ. ఎ. కార్యకలాపాల గురించి, అమెరికన్ కాంగ్రెసు (పార్లమెంటు) సభ్యుల సెక్సు వ్యవహారాలు, (త్రాగుడు తదితర) దుశ్చర్యలపై రహస్య ఫైల్సు ఎఫ్. బి. ఐ. తయారు చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణల గురించి ఈ సంఘం విచారణ జరుపుతుంది.

11 మంది సభ్యులు గల ఈ సంఘం రక్షణశాఖకు చెందిన గూఢచారి సంస్థపైనా, నౌకాదళం, విమానదళం నిర్వహిస్తున్న గూఢచారి సంస్థలపైనా, విదేశాంగ శాఖ నిర్వహిస్తున్న గూఢచారి సంస్థపైనా, జాతీయ భద్రతా సంస్థపైనా కూడా ఈ సంఘం విచారణ జరుపుతుంది.

భారత్ - సోవియట్ మైత్రి పటిష్ఠత: రష్యన్ నాయకుల ఆకాంక్ష

న్యూఢిల్లీ, జనవరి 28: సోవియట్ అధ్యక్షుడు శ్రీ నికొలయ్‌పొడ్గోర్నీ, ప్రధానమంత్రి శ్రీ అలెక్సికొసిగిన్‌లు భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా పంపిన సందేశాలలో భారత్— సోవియట్ యూనియన్ ప్రజల ప్రయోజనం కోసం, ఆసియాలోను,మొత్తం ప్రపంచంలో శాంతి శ్రేయస్సు దృష్ట్యాను ఈ ఉభయ దేశాల మధ్య మైత్రి, సహకారం మరింతగా పటిష్ఠం కాగలవన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.

శ్రీ పొడ్గోర్నీ, రాష్ట్రపతి శ్రీ ఫఖ్రుద్దీన్ అలీఅహ్మద్‌కు ఒక సందేశం పంపుతూ, గత 25 సంవత్సరాలలో భారత్ సాధించిన సాంఘిక, ఆర్థిక ప్రగతి పట్ల, ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల పరిరక్షణ, విశ్వశాంతి,భద్రతల పటిష్ఠతకు విజంధ రాజ్యాల ఉద్యమంలో క్రియాశీలక సభ్యునిగా చేస్తున్న కృషిపట్ల సోవియట్ ప్రజలు ప్రగాఢ సంతృప్తిని వ్యక్తం చేశారు.

రానున్న సంవత్సరాలలో భారత్— సోవియట్ యూనియన్‌ల మధ్య పలు రంగాలలో సహకారం మరింతగా విస్తరించగలదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శ్రీ కొసిగిన్ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి ఒక సందేశం పంపుతూ, ఆర్థిక స్వాతంత్ర్య పరిరక్షణలోను, సాంఘిక పరిణామం, జాతీయ పునరుజ్జీవన కార్యక్రమాల నిర్వహణలో భారత్ విజయాలను సాధించినట్లు గత 25 ఏళ్ల చరిత్ర పట్ల ప్రదర్శితమయిందని అన్నారు.

సోవియట్, భారత్ దేశాల జాతీయ శ్రేయస్సు, శాంతి పరిరక్షణ, ఆసియాలోను మొత్తం ప్రపంచంలో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొనే దృష్ట్యా, ఈ ఉభయ దేశాలమధ్య సంబంధాలు మరింతగా ఎదిగేందుకు అవసరమన్న అభిప్రాయాన్ని శ్రీ కొసిగిన్ వ్యక్తం చేశారు.

అల్జీరియా అధ్యక్షుడు శ్రీ బుమిదియన్, కీన్యా అధ్యక్షుడు శ్రీ కెన్యాటా, పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు శ్రీ వాల్టర్ స్కేల్ భూటాన్ రాజు వాంగ్‌చుక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ జయీద్ సుల్తాన్ అల్—నహ్యాన్, జపాన్ చక్రవర్తి హిరోహిటో ప్రభృతులనుంచి కూడా అభినందన సందేశాలు రాష్ట్రపతికి అందాయి.

ఆసియన్ బ్యాంకుకు నిధుల పెంపు : ఫోర్డ్ సూచన

వాషింగ్టన్, జనవరి 28 : ప్రస్తుతఆర్థిక సంవత్సరంలో ఆసియా అభివృద్ధి బ్యాంకుకు అదనంగా 12 కోట్ల డాలర్లు సమకూర్చాలని అమెరికన్ కాంగ్రెసును అధ్యక్షుడు ఫోర్డ్ కోరారు.

బ్యాంకు పెట్టుబడికి అమెరికన్ వీరాళం 361 లక్షల డాలర్లతో మొదటిదఫా చెల్లింపు కింద ఈ మొత్తం విడుదలకు కోరడం జరిగింది.

గత డిసెంబర్‌లో కాంగ్రెసు ఈ మొత్తాన్ని మంజూరు చేసింది కాని, వాస్తవంగా నిధులు ఇంకా విడుదల చేయలేదు.

అమెరికన్ వీరాళం పెంపుదలవల్ల ఆగ్నేయాసియాలో ఆర్థిక పునర్నిర్మాణం, అభివృద్ధి కృషిలో ఈ బ్యాంకు ప్రముఖ పాత్ర వహించడానికి తోడ్పడుతుందని శ్రీ ఫోర్డ్ అన్నారు.

బ్రిటన్‌లో బాంబు ప్రేలుడు సంఘటనలు: 20 మందికి గాయాలు

లండన్, జనవరి 28: లండన్, మాంచస్టర్‌లలో నిన్న బాంబు ప్రేలుడు సంఘటనలు జరిగి 20 మంది గాయపడ్డారు.

మాంచస్టర్‌లో ఒక డిపార్టుమెంట్ స్టోరులో బాంబు ప్రేలి 19 మంది గాయపడగా, లండన్‌లో ఒక హోటు బాంబుప్రేలి ఒక వ్యక్తి గాయపడ్డాడు.

వాడకం వస్తువులప్యాకేజీలపై పరిమాణాల ముద్రణ

న్యూఢిల్లీ, జనవరి 28: ప్యాక్ చేయబడిన సామాన్య వస్తువులను ఇక పై మార్కెట్ చేయడంకోసం ఆ ప్యాకేజీల మీద ప్యాకింగ్ తేదీ, వాటిలో ఉన్న వస్తువులు ఏ తేదీవరకు చెడిపోకుండా ఉండేది ముద్రించవలసి వుంటుంది.

చట్టబద్ధ లీత్యా ఈ ఏర్పాటు చేయబడుతున్నట్లు హోలసరఫరాల శాఖ సహాయమంత్రి శ్రీ ఎ. సి. జార్జి నిన్న చెప్పారు.

ప్రకటించబడిన పరిపాటనానికి తగ్గకుండా ఆ ప్యాకేజీలో సరుకు ఉండేటట్లు ఇప్పటి సంకల్పించిన చట్టం చూడగలదని కూడా శ్రీ జార్జి "మెట్రిక్ పద్ధతిలోకి మార్పు—చట్టం" అన్న విషయంపై ఒక అంతర్జాతీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

ప్రథమంగా 22 ఆఫ్రికా, ఆసియా దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ సభలో పాల్గొంటున్నారు. వీటిలో చాలా దేశాలు మెట్రిక్ పద్ధతిని అనుసరిస్తూవుండటమో అనుసరించాలని యోచిస్తూ వుండటమో జరుగుతున్నది. మెట్రిక్ పద్ధతిని అనుసరిస్తూ గత 20 సంవత్సరాలుగా తాను గడించిన అనుభవాన్ని భారతదేశం ఇప్పుడు ఆ విధానాన్ని అనుసరించే ఇతర వర్ధమాన దేశాలకు లభింపజేస్తుందని శ్రీ జార్జి చెప్పారు.

సభాపతిగా రేబాల ఎన్నిక

(1వ పేజీ తరువాయి)

రెడ్డి (కర్ర చూపగలరని అడుగుతున్నామని శ్రీ ఎం. నాగిరెడ్డి (కాం) అన్నారు. స్త్రీలకు ఎక్కువ అవకాశాలు సహకార్యక్రమాల్లో కల్పిస్తూ వుండాలని శ్రీమతి వేదుర్లపూడి భానుతిలకం (కాం) కోరారు.

ప్రతిపక్షంలో వున్న సభ్యులందరిని మెల్లిమెల్లిగా లఘికార పక్షంలోకి లాక్కుంటున్నారని యిది ప్రజాస్వామ్యానికి శ్రేయస్కరం కాదని ఒక సభ్యుడు చేసిన వ్యాఖ్యానాన్ని రెవిన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి ప్రస్తావిస్తూ రాజకీయాలలో హత్య అనేదానికి తావు లేదని ప్రతిపక్షాలు ఎదుర్కొంటున్నది ఆత్మహత్య అని ఎదురు వ్యాఖ్యానం చేశారు. ఈ అన్ని పక్షాలు నూతన సభాపతితో సంపూర్ణంగా సహకరించాలని ఆయన కోరారు.

శ్రీ సి. వి. కె. రావు (ఇం) ప్రతిపక్షం కేవలం విమర్శించే దృక్పథం అధికార పక్షంలో పోవాలని అటువంటి ధోరణులకు సభాపతి తావీయరని ఆశిస్తున్నామని అన్నారు.

శ్రీయుతులు సుల్తాన్ సలాముద్దీన్‌ఒవైసి (సుజ్జిన్) ఎం. వోంకార్ (మార్క్సిస్టు) చీకటి పరశురామనాయుడు (ఎ. ఎ. పి. డి.) కె. రంగదాస్ (పి. ఎస్.) శ్రీమతి జి. ఈశ్వరీబాయ్ (లిప) శ్రీమతి సుమిత్రాదేవి (కాం) శ్రీమతి బి. కళావతి శ్రీమతి విజయలక్ష్మి శ్రీయుతులు కె. బి. నరసప్ప, వీరప్ప, వసంతనాగేశ్వరరావు, రాజగోపాల్‌రెడ్డి, మసూద్‌అహ్మద్, సైదుల్లాబేగ్, జగపతిరావు, కె. నారాయణస్వామి, జి. కోటయ్య, పి. వెంకటరావు, బి. బసప్ప, డి. రాజగోపాలరెడ్డి, దామోదరరావు, మోరిస్, ఎస్. రామచంద్రారెడ్డి, పి. వి. చౌదరి, జి. రత్నయ్య, రామచంద్రరావు, కొండా లక్ష్మణ్, సి. జనార్దనరెడ్డి, సై. వెంకణరావు, సి.రామచంద్రారెడి, ఎం.ఆర్. అప్పారావు, ఎం. వి. సుబ్బారెడ్డి, ఎస్. వెంకటయ్య, ఎం. ఆర్. డీన్, పెల్లకూరి రామచంద్రారెడ్డి, ఎడం చెన్నయ్య, ఎ. భాస్కరరావు, తిరుమలయ్య, జి. సూర్యనారాయణ, సై. ఎస్.ఎస్. మూర్తి, ఎస్. వెంకటరత్నం నాయుడు, వి. చక్రధరరావు, ఎం. నారాయణరెడ్డి, రాజ రఘువాహం ప్రభృతులు కూడా మాట్లాడారు.

ఆర్థికమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి మాట్లాడుతూ సభాపతిగా శ్రీ దశరథరామిరెడ్డి సముచితమైన నిర్ణయమన్నారు. అభ్యర్థిత్వ నిర్ణయంలో ప్రతిపక్షాలను విస్మరించామనే విమర్శకంటే అటువంటి అభిప్రాయం వున్నవారు స్వేచ్ఛగా నిర్మొహమాటంగా తమ పక్షంతో సంప్రదించి వుండవలసిందనీ సభాపతి ఎన్నిక ఏకగ్రీవంగా వుండటం సభా నిర్వహణకు హుందాగా వుంటుందని కూడా ఆయన అన్నారు. సభాపతి అయిన వారు మంత్రి పదవిని అధిష్ఠించరాదు అనే సాంప్రదాయం మంచిదనే అభిప్రాయంతో ఆయన ఏకీభవిస్తూ అయితే రాము ఆ సాంప్రదాయాన్ని ఆచరించలేక పోయామనీ ఈ సమస్యను అనేక దేశాలు చర్చిస్తున్నవని ఎక్కడా యింకా అమలు కావడం లేదనీ యిక ముందు అయినా యిది సాధ్యపడుతుందని ఆశిస్తున్నామని కూడా ఆయన చెప్పారు.

రేబాల జీవిత సంగ్రహం

హైదరాబాదు,జనవరి 28 : ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతిగా నేడు ఏకగ్రీవంగా ఎన్నికయిన శ్రీ రేబాల దశరథరామిరెడ్డి 1930 నుంచి కాంగ్రెస్‌లో సభ్యుడుగా వుంటున్నారు. 1940లో జరిగిన వ్యక్తి సత్యాగ్రహంలో ఆయన అరెస్టు అయినారు.

నెల్లూరు జిల్లాకు చెందిన కావలిలో 1907 నవంబర్ 30వ తేదీన ఆయన జన్మించారు. మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి బి. ఎ.(ఆనర్స్) పట్టాన్ని, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుంచి ఎల్. ఎల్. బి. పట్టాన్ని ఆయన పొందారు. 1932లో ఆయన నెల్లూరులో న్యాయవాద వృత్తి ప్రారంభించారు. 1947 నుంచి 1951వరకు ఆయన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పని చేశారు.

1967 ఎన్నికల్లో ఆయన లోక్ సభకు ఎన్నికయినారు. అంతకు ముందు ఆయన రాష్ట్ర శాసన సభలో సభ్యుడు. 1972లో ఆయన నెల్లూరు జిల్లా అల్లూరు నుంచిశాసన సభకు ఎన్నికయినారు.

1974 జనవరి 1వ తేదీ నుంచి ఆయన కోస్తా ఆంధ్ర ప్రదేశాలకు, అభివృద్ధి సంఘం అధ్యక్షుడుగా వుంటున్నారు. ఆయన 20 సంవత్సరాల పాటు నెల్లూరు జిల్లా సహకార బ్యాంకుకు అధ్యక్షుడుగా పని చేశారు. మద్రాసు రాష్ట్ర సహకార బ్యాంకు ఉపాధ్యక్షుడుగాను, ఆంధ్రరాష్ట్ర సహకార బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు అధ్యక్షుడుగాను ఆయన పనిచేశారు.

అఖిల భారత సహకార పరిషాలనా సంస్కరణల సంఘంలో ఆయన ఏకైక అనధికార సభ్యుడు. రాష్ట్ర రోడ్డు రవాణా అధికార వ్యవస్థలో ఆయన అయిదు సంవత్సరాలపాటు సభ్యుడుగా ఉన్నారు.

ఐ.ఎల్.టి.డి. సిబ్బంది సమావేశాలు

కొయ్యలగూడెం, జనవరి 28 : పశ్చిమ గోదావరిజిల్లా జంగారెడ్డిగూడెంలో ఆంధ్రప్రదేశ్ ఐ.యల్.టి.డి. కంపెనీ సిబ్బంది 28వ వార్షిక మహాసభలు రెండురోజులపాటు ఇటీవల జరిగాయి.

శ్రీ బి. యస్. మహదేవసింగ్ మహాసభలకు అధ్యక్షత వహించారు.

శ్రీ పి. వి. జె. రాజు (లీడ్ పర్సనల్ మేనేజర్) జాతీయసమైక్యతాకాపాడ్కరణ గావించారు.

శ్రీ టి. పాండురంగమూర్తి స్వాగతం పలికారు. ప్రస్తుత పరిస్థితిలో కార్మికుల స్థితిగతులు సంఘ పురోభివృద్ధి గురించి శ్రీ పి. సి. బోసన్ (గుంటూరు), శ్రీ కె. వెంకటేశ్వర్లు (గుంటూరు శ్రీ బి. యస్. బాలాజీరావు (రాజమండ్రి) శ్రీ ఆర్. యస్. సుబ్బారావు (గుంటూరు)లు మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్ నలుమూలలనుండి సుమారు 1000 మంది ప్రతినిధులు మహాసభలో పాల్గొన్నారు. శ్రీ టి. బాపేశ్వరశర్మ వందన సమర్పణ చేశారు.

బస్సు ప్రమాదం

ఆర్యా! సత్యసాయణపురం రైలు గేటు వద్ద బస్సుల రాకపోకలు అటు ఇటివెళ్లే స్కూలు పిల్లలకు ప్రమాదకరంగా వుంది. అధికారులు ఈ విషయం పట్ల శ్రద్ధ తీసుకోవాలని మనవి.

ఎన్. రాము, మూడవ బి.కామ్., శాతవాహన కాలేజి, విజయవాడ—3.

స్కూలర్ షిప్‌లు రద్దు చేయరాదు

ఆర్యా, మనవి లాంగ్ కోర్సులా చదివే విద్యార్థులకు ప్రభుత్వము భృతి దయచేసేటట్టు చేసినట్లయితే బోధనా రుసుము, ఇతర రుసుములు చెల్లించడం కష్టమయి విద్యకు స్వస్తి చెప్పవలసి వుంటుంది.

వాస్తవానికి వీరు నాలుగవ తరగతికి, మూడవ తరగతికి చెందిన ఉద్యోగులు. చాలీ చాలని జీతాలతో పట్టణాలలో కుటుంబాన్ని పోషించుకుంటూ జీతాలు కట్టే చదువు సాగించడం అనేది కష్టమయిన పని. విద్యను అభివృద్ధి చేసుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలనే ఉద్యోగులకు తీరని నష్టం కలుగుతుంది. కాబట్టి నీరి విషయంలో సాంఘిక సంక్షేమ శాఖామంత్రి గారు మరియు సాంఘికసంక్షేమశాఖ డైరెక్టరు గారు పరిశీలించి వీరి విద్యాభివృద్ధికి తోడ్పడతారని ఆశిస్తున్నాను. ఈవినింగ్ కోర్సు డిగ్రీ విద్యార్థులను కూడా ప్రభుత్వము ప్రోత్సహించి సహకరించాలి.

పల్లి పూడి నాగేశ్వరరావు, (లా స్టూడెంట్ ఆఫ్ ఆంధ్రా యూనివర్శిటీ) ఈవినింగ్ కోర్సు.

బియ్యం దొంగరవాణా

ఆర్యా! ఉద్యోగ రీత్యా నేను తరుచు నెల్లూరు, మదరాసు, కడపల మధ్య ప్రయాణంచేస్తూవుంటాను. నా ప్రయాణాలలో నేను మన ప్రాంతంనుంచి బియ్యం దొంగరవాణా కావటం గమనించాను. ఈ దొంగరవాణాలో కొందరు ప్రభుత్వోద్యగులు కూడా రాలారీ పడుతున్నారని చెప్పవలసి వస్తోంది. రేణిగుంట,పుత్తూరు వంటి హోట్లు రు. 2.40 కిలో చొప్పున బియ్యం కొని మదరాసులో రు. 4.50 కి అమ్మటం జరుగుతోంది. ఈ వ్యాపారం ఏతంగా ఈ పూళ్ళల్లో బియ్యం ధర పెరుగుతోంది. అధికారులు దీనిని అరికట్టాలి.

టి. వి. రాజు, 10, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు.

మరొక మురికివాడ

ఆర్యా, ఈ మధ్య ముఖ్యమంత్రి గారు జంట నగరాలలోని మురికి వాడలను సందర్శించినట్లు పత్రికాముఖంగా తెలుసుకున్నాము. ముఖ్యమంత్రిగారు ముఖ్యంగా చూడవలసిన మురికివాడ మలాకపేట ఉన్నది. దీనికొక ప్రత్యేకత ఉన్నది.

గత సంవత్సరం ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు వారు హైదరాబాద్‌లో 'పిట్టి శ్రీరాములు నగర్' కాలనీలో సుమారు టాంక్ వద్ద ఇళ్లను లాట్టు ద్వారా కేటాయించారు. ఆ మురికివాడ నుంచి కాలనీని అంటి పెట్టుకొని ఉన్నది. అదే దీని ప్రత్యేకత! బోర్డువారి యిళ్లలోని వారు పడుతున్న పాట్లు వర్ణనాతీతం! ఇళ్లకు వెళ్లడానికి రోడ్డు లేదు. పారిశుద్ధ్యం అధ్వాన్నం. రాత్రులు మద్యాదుర్యులు అటు వెళ్లడం దుస్సాధ్యం. హౌసింగ్ బోర్డు వారు కాని, మునిసిపల్ అధికారులుగాని, ప్రభుత్వం వారు గాని మురికివాడ వాసులకు వేరే స్థలం చూపడానికి ఏ చర్యలు తీసుకున్నట్లు కనబడదు. అక్కడ దుర్రాక్రమణలను తొలగించే దాధ్యత ముఖ్యంగా మునిసిపాలిటీ వారిది. వారి అవుదాసీన్యము, గుడిసెవాసుల రాజకీయ ప్రాబల్యము యిందుకు కారణము. మురికివాడ ఉన్న స్థలంలో రోడ్డు వేయవలసి వుంది. దాని కొలగించని యిళ్ల వారి అబ్బురుదుగు ఎవరు.

కె. శ్రీరామ్, సి.పి.ఆర్.ఐ ఆఫీసు, ఎస్. సి. రైల్వే. సికిందరాబాదు.

గుజరాత్‌లో రాష్ట్రపతి పాలన పొడిగించే యోచన: అద్వానీ తీవ్ర నిరసన

రాజకోట, జనవరి 28: గుజరాత్‌లో రాష్ట్రపతి పాలన పొడిగించే ఆలోచన పట్ల జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వానీ విస్మ తీవ్ర నిరసన తెలియజేశారు.

అలాంటి పొడిగింపు ఎంతమాత్రం సమర్థనీయం కాదనీ, ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి అక్కడ పరిస్థితి మామూలుగా ఉన్నదని ఆయన పత్రికా విలేఖరులు గోష్ఠిలో అన్నారు.

మార్చి 9 వ తేదీ నాటికి గుజరాత్‌లో రాష్ట్రపతి పాలన ప్రవేశ పెట్టి సంవత్సరం నిండుతుంది.

